**కథ**

# ప్రేమంటే ఇదే

''హలో వైష్ణవిగారేనా''

''అవును మీ వరు?''

''నేను మీ అభిమా ని లెండి, మీ రచనలంటే చాలా ఇష్టం, మీ కళాత్మక హృదయానికి నా ధ వాదాలు సమర్పించుకుందామని కొద్ది రోజులుగా ప్రయత్నిస్తుంటే, ఇప్పటి నా కోరిక ఫలించింది.''

''థాంక్యూ. ఇంతకూ మీరెక్కడ నుండి వ ్లాడుతున్నారు.''

''చిత్తూరు జిల్లా, మంచి పేట నుండి''

''అంటే మాకు రెండు జిల్లాల ఆవల ఉ ్రన్న మాట''

''అవునండీ''

''మంచి పేటంటే అక్కడి వారంతా వ చివాళ్ళనా!'' నవ్వింది వైష్ణవి.

''మీరు భలే మాట్లాడతారండీ, మీ కథలంటే కూడా అందుకే నాకిష్టం, బాధ హృదయాలను సైతం ప్రేమజల్లుతో సేదదీరుస్తారు. ప్రేమకు ప్రేమైక హృదయాలకు మీ రచనలు ఒక స్ఫూర్తిని, శక్తిని అందించగలవు, ప్రేమకు నిు సనం మీరు మాత్రమే అందించగలరు.''

''మరీ అంతలా పొగిడేయకండి, నేను మీ ుకున్నంత పెద్ద రచయిత్రిని కాను, ఏదో కాలక్షేపం ోసం రాస్తున్నాను..''

''అమ్మమ్మ, ఎంతమాట మీరు మామూల రచయిత్రంటే ఎవరు నమ్ముతారు, మీరు రాసిన ేమ సామ్రాజ్యం' కథకు మొన్న ఉగాది పోటీలో ధమ బహుమతి గెలుచుకున్న విషయం అందరికీ తెలిసిందే.''

''ఆ..ఏదోలెండి'' చప్పరించేసింది వైష్ణవి.

''అంతేలెండి, గొప్పవాళ్ళంతా అలానే మ ్లాడతారు, ఇది నేను మిమ్మల్ని పొగిడేయడం కా ండీ, నిజంగా మీరు ఆ కథలో ప్రేమకు దూరమై బా డుతున్న సుమిత్ర పాత్రను ఎంత బాగా వర్ణించార ఆ కథ చదువుతున్నంత సేపు నా కళ్ళు వర్షించా ంటే నమ్మండి. అనుకోని సంఘటనతో ఆమె అవిటిత ిని లోనవుతుంది. దానితో తను మనసారా ప్రేమి చిన ప్రియుడు దూరమవుతాడు. ఆమె కృంగిపోత ది. డిగ్రీ చదువుకొని, రూపలావణ్యవతియై వుండి ాడా ఆమె అవివాహితగానే మిగిలిపోతుంది. అందు లేని ప్రేమకోసం అల్లల్లాడిపోతూ, తీయని ఊహల్లోనే ంలం గడిపేస్తున్న ఆ ప్రేమమూర్తి కథను చదువు ంటే హృదయమంతా పిండినట్లయిందనుకోండి. నిు ఆగా మీరు మంచి రచయిత కాగలరు.''

''ఇంతకీ మీ పేరు చెప్పలేదు.''

''ఏదీ మీరు అడగనిదే, అందరూ అ ాం అంటారు.''

''చాలా బాగుంది'' నవ్వింది వైష్ణవి.

''ఏమిటీ''

''మీ పేరు''

''బాగుంది అంటూనే నవ్వుతున్నారు. అబ్బ ఎంత తీయగా వుంది.''

''ఏమిటి?''

''మీ నవ్వు, మీ నవ్వే ఇంత కమ్మగా వుంటే, ఇంక మీరెంత బాగుంటారో'' అన్నాడు అభిరాం.

''...'' ఫోన్ డిస్‌కనెక్టు చేసింది వైష్ణవి.

''అమ్మా నాకో మంచి కాఫీ కావాలి.''

వంట గదిలో నున్న తల్లికి వినిపించేలా గట్టిగా అరిచింది.

అన్నపూర్ణమ్మ కాఫీ గ్లాసుతో వచ్చింది.

''ఏమ్మా అలా ఉన్నావు'' అంది అన్నపూర్ణమ్మ కాఫీ అందిస్తూ.

''తలనొప్పిగా ఉందమ్మా'' వైష్ణవి.

''ఉండదూ, ఒకటే రాస్తుంటావు, మీ నాన్నగారు బ్రతికి వుంటే మనకీ కష్టాలు వుండేవి కావు. నువ్వు చూస్తే ఇలా..'' ఆమెకు మరి మాటలు రాక దుఃఖంతో అక్కడి నుండి నిష్క్రమించింది. కాఫీతో టాబ్లెట్ మింగి విశ్రాంతిగా వెనక్కి వాలింది వైష్ణవి. ఆమె కనుకొలకుల్లో నిలిచిన నీరు గమ్మత్తుగా జాలువారింది. ఆమె ముక్కుపుటాలు దుఃఖంతో అదిరాయి. ఆమె గుండె ఎగిసిపడుతోంది. ఆమె ఆలోచనా తరంగాలు మిన్నంటాయి. భారమైన తన జీవితాన్ని తలచుకొని కుమిలి, కుమిలి ఏడ్చింది.

ఆ రాత్రి అభోజనంగానే నిద్రపోయింది.

మర్నాడు తన పనులన్నీ త్వర త్వరగా ముగించుకుని అసంపూర్తిగా ఆగిపోయిన కథను పూర్తి చేయాలని కుర్చీలో కూర్చుంది వైష్ణవి.

ఇంతలో ఫోను రింగయింది.

''హలో వైష్ణవి స్పీకింగ్''

''నేను అభిరాంను మాట్లాడుతున్నాను. మేడం నిన్న మధ్యలోనే ఫోన్ డిస్‌కనెక్టు చేసారు మీరు, క్షమించండి, నాకు ఉన్నది ఉన్నట్లు చెప్పడం అలవాటు, మిమ్మల్ని అల్లరి చేయాలన్న ఉద్దేశ్యం కాదు, నేన లాంటి వాడిని కాదు.''

''దట్సాల్ రైట్, ఏమిటి చెప్పండి'' అంది సౌమ్యంగా వైష్ణవి.

''మీరు రచయిత్రి కదా, చాలా తెలివిగల వారని నా ఉద్దేశ్యం, నాకో సందేహం వుంది మేడం, దాన్ని మీరే తీర్చగలరు..'' అన్నాడు సంశయంగా అభిరాం.

''ఏమిటది?''

''నేను ఆంధ్రాబ్యాంకు మేనేజరుగా పనిచేస్తున్నాను. నాకు ముప్ఫయి సంవత్సరాల వయస్సు, ఇంకా పెళ్ళి కాలేదు. నా పెళ్ళికోసం ఇంట్లో తొందర పెడుతున్నారు. కానీ ఇంతవరకు నాకు నచ్చిన అమ్మాయి దొరక్క నేను మౌనంగా ఉండిపోయాను. కానీ....''

''ఊ, ఏమిటో చెప్పండి, మీరు మౌనంగా ఉంటే నాకెలా తెలుస్తుంది!'' అంది వైష్ణవి.

''అవును మీకెలా తెలుస్తుంది, నేను ఈమధ్యనే ఒక అమ్మాయిని ప్రేమించానండి, కానీ ఇంతవరకు ఆ అమ్మాయిని చూడలేదు.''

''అదెలా సాధ్యం. ప్రేమంటే మనసులు ఇచ్చిపుచ్చుకునేది కదా, మీరు అసలు మనిషిని చూడలేదంటున్నారు.''

''అవును చూడలేదు. కానీ నా మనసుతో ఆమెను చూసాను. ఆమె అంటే నాకు చాలా ఇష్టం. ఇంతకీ అసలు విషయం మర్చిపోయాను. నాకో సందేహం వుంది. మీరే తీర్చగలరు.''

''ఏమిటి?''

''ఇంతకీ, ప్రేమ వివాహం మంచిదంటారా, అరేంజ్డ్ మ్యారేజ్ మంచిదంటారా'' ప్రశ్నించాడు అభిరాం.

''ఒక విధంగా చెప్పాలంటే లవ్ మ్యారేజ్ మంచిదండి. ఎందుకంటే పెళ్ళికి ముందే పరస్పర అవగాహన వుంటుంది. ఒకరి మీద ఒకరికి నమ్మకం ఏర్పడుతుంది. సంపూర్ణమైన ప్రేమలు కలిగి వుంటారు. ఒకరి కోసం మరొకరు బ్రతికినట్లుగా వుంటారు. ఇంకా..''

''మధ్యలో అడ్డొస్తున్నానని ఏమీ అనుకోవద్దు. అరేంజ్డ్ మ్యారేజ్ మీద మీకెందుకంత విముఖత?'' అర్థోక్తిలో అడిగాడు అభిరాం.

''విముఖత అంటూ ఏమీ లేదండి, కానీ పెద్దలు తమ ఇష్టానుసారంగా దగ్గర సంబంధమని, దూరపు సంబంధమని లేక స్నేహాన్ని బంధుత్వంగా మార్చుకోవాలని పిల్లల మనసులు తెలుసుకోకుండా, బలవంతంగా పెళ్ళిళ్ళు చేస్తుంటారు. ఇంకా వరకట్న సమస్యలతో పరిస్థితులు ఒక్కొక్కప్పుడు జటిలంగా తయారై భార్యాభర్తల మధ్య విభేదాలకు దారి తీస్తాయి. ముక్కూ ముఖం తెలియని ఇద్దర్ని వాళ్ళ అంగీకారంతో పని లేకుండా ముడివేసి కాపురం చేయమంటారు. కొంతమంది పెద్దల పట్ల వున్న భయభక్తులతో పాలు నీళ్ళలా కలిసిపోతారు, ఇంకా సాంప్రదాయ కట్టుబాట్లకు తలవంచుతారు. కానీ మరికొందరు వారి మధ్య అభిప్రాయభేదాలు వచ్చి విడిపోతారు. విడాకుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతారు.''

''ఎంత బాగా విడమర్చి చెప్పారండి, అయితే ఇంతకీ లవ్ మ్యారేజ్ మంచిదంటారు'' అన్నాడు అభిరాం.

''లవ్ మ్యారేజ్ విత్ అరేంజ్డ్ మ్యారేజ్ అయితే బాగుంటుందండి'' వైష్ణవి.

''అదేమిటి మళ్ళీ'' సంశయంగా అడిగాడు అభిరాం.

''యువతీ యువకుల మధ్య ప్రేమకంటే ఆకర్షణే ఎక్కువగా వుంటుంది. ఆడది ఎంత చదువుకున్నా ఎన్ని అందలాలెక్కినా, ఎంత ప్రగతిని సాధించినా నాటి నుండి నేటి వరకు మగాడి చేతిలో మోసపోతూనే వుంది. అందుకే ప్రేమలో పడ్డ ఆడపిల్ల పెద్దలకు చెప్పి అరేంజ్డ్ మ్యారేజ్‌గా మార్చుకుంటే భవిష్యత్‌లో ఎదురైన ఎదురు దెబ్బలను పెద్దల సహాయంతో సులభంగా ఎదుర్కోగలదు. అందుకే అలా అన్నాను.''

వివరించింది వైష్ణవి.

''మీరు ఎంతసేపు మీ మహిళల గురించే చెబుతున్నారు, మరి మా మగవాళ్ళ మాట?''

నిలదీసాడు అభిరాం.

''ఎవ్వరికైనా ఆ దారి మంచిదే కదండీ, పెద్దల సహాయం చాలా అవసరం.''

''థాంక్యూ వెరీమచ్, మీ సలహాను పాటిస్తాను, ఇంతకీ మీరు వివాహితులా?''

''....'' ఫోన్ డిస్‌కనెక్టు చేసింది వైష్ణవి.

ఆమె మనసంతా భారమైపోయింది. కుర్చీలో వెనక్కి వాలిపోయింది. మనసు నిండా ఆలోచనలు ముసురుకున్నాయి. దుఃఖం పెల్లుబికింది ఆమె కళ్ళలో నుండి కన్నీరు జలజలా రాలింది. అంతుల్లో ముఖాన్ని దాచుకుని తనివితీరా ఏడ్చింది.

కూతురు ఏడుపు వినిపించిన అన్నపూర్ణమ్మ వంట గదిలో నుండి గబగబా పరుగెత్తుకొచ్చింది.

''వైష్ణవి ఏమైంది తల్లీ, ఎందుకంతగా దుఃఖిస్తున్నావు'' అంది ఆమె తలపై చేయి వేసి నిమురుతూ.



''నాకు దుఃఖం గాక ఏముందమ్మా, నా వయసు వాళ్ళంతా సంతోషంగా వైవాహిక జీవితంలోని ఆనందాన్ని ఆస్వాదిస్తూ గడుపుతున్నారు, కానీ నేను..నేనిలా కుర్చీకి అంకితమైపోయాను'' అంది శూన్యంలోకి చూస్తూ.

''అది మన ఖర్మ తల్లీ, ఏడ్చి మాత్రం ప్రయోజనం ఏముందమ్మా, నీకూ మంచిరోజులొస్తాయి, బాధ పడకమ్మా'' అంది ఆమె కన్నీళ్ళు తుడుస్తూ అన్నపూర్ణమ్మ.

పదిహేను రోజులు గడిచాయి.

**రాయవరపు సరస్వతి**

వైష్ణవి మధ్యాహ్న భోజనానంతరం కుర్చీలో కూర్చొని రాసుకుంటోంది. ప్రక్కనున్న ఫోను గణగణ మ్రోగింది.

''హలో వైష్ణవి స్పీకింగ్''

''అబ్బ. మీ గొంతు ఎంత మధురంగా వుంది.''

''షటప్, ఎవరు మీరు'' అంది కర్కశంగా

''అభిని, అభిరాంను''

''ఓ, మీరనుకోలేదు సారీ నండి, ఎవరో అనుకొని..''

''ఎవరో అనుకొని తిట్టారా, మరి నేనైతే..నన్ను తిట్టరా! ఐ..మీన్ మీరు నన్ను స్నేహితుడిగా తలచి అభిమానిస్తున్నారు కదూ''

''....''

''మీ మౌనాన్ని అంగీకారంగా భావిస్తున్నాను, ఐ లైక్ యు, ఐ లవ్ యు'' అన్నాడు అభిరాం మధురమైన గొంతుతో.

''....''

''మీ మౌనాన్ని అంగీకారంగా తీసుకోవచ్చా వైష్ణవిగారూ! లేక నా మాటలకు బాధపడుతున్నారా, మిమ్మల్ని అవివాహితగానే భావించి మాట్లాడుతున్నాను. ఒకవేళ మీరు వివాహితులైతే క్షమించండి.''

''నే..నేను అవివాహితను''

''థాంక్సండి. ఇప్పటికైనా మాట్లాడారు. మరి మీ అభ్యంతరం ఏమిటి? నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. మీ ప్రేమ కోసం తపించిపోతున్నాను. మీ పరిచయమైన మొదటి రోజు నుండి నిద్రాహారాలు లేవంటే నమ్మండి. ఇంతవరకు నాలో నిదురించే ప్రేమను మీరు నిద్రలేపారు. మీ తీయని పలకరింపుతో నా మనసుకు స్పందన కలిగింది. నా హృదయ సామ్రాజ్యాన్నేలే ప్రేమ దేవత ఇన్నాళ్ళకు దొరికింది. 'ఐ లవ్ యు' వైష్ణవి, మీరు కూడా ఒక్కసారి నాకు 'ఐ లవ్ యు' చెప్పండి''

ఆర్ద్రంగా అడిగాడు.

''మీరు తొందరపడుతున్నారు'' అంది వైష్ణవి.

''లేదు వైష్ణవి. నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను'' అన్నాడు అభిరాం స్థిరంగా.

''కానీ నేను మీకు తగ్గ మనిషిని కాను అభిరాం

గారు. నాకు ఒకరిని ప్రేమించే అర్హత లేదు. మీరు
ఏవేవో ఊహించుకోకండి. నన్ను మర్చిపోండి.'

''ఏం, ఎందుకలా మాట్లాడుతున్నారు, కరికొ
కరు చూసుకోకుండా ఈ ప్రేమలు, పెళ్ళిళ ఏమి
టనా? మీరే కదండీ ప్రేమను గూర్చి ఎంతో ఉ తంగా
రాస్తారు. నా దృష్టిలో కూడా ప్రేమంటే ఒక ృకం.
మీరెలా ఉన్నారన్నది కాదు, నాకు కావాల్సింది ంతః
సౌందర్యం, బాహ్య సౌందర్యం కాదు, మీ అం ందా
లతో నాకు పనిలేదు. మన వివాహం పెద్దల అ మతి
తోనే చేసుకుందాం'' అన్నాడు అభిరాం ఆమె నచ్చ
జెబుతూ.

''అది కాదు అభిరాంగారు, మరి నేను..నే ...''

''మీరేం చెప్పదలచుకున్నది, నేను మీ ంటికి
వచ్చినప్పుడు స్వయంగా వింటాను. సరేనా బై ఫోను
కట్ చేసాడు అభిరాం.

వైష్ణవి అచేతనురాలై ఉండిపోయింది. ఆ మన
సంతా వేదనతో నిండిపోయింది. 'అభిరాం నను
చూస్తే ఏమనుకుంటాడు? చూడని కళ్ళతో ఏడ న్ను
తన జీవిత భాగస్వామిగా చేసుకోవాలనుకుంటు డు.
ప్రత్యక్షంగా చూస్తే అందరిలానే తప్పుకుంటా తాన
నుకున్న ప్రేమ సామ్రాజ్యం నుండి క్రిందకు త్రో పెళ్ళి
పోతాడు. తను ఎప్పటిలా ఒంటరిగా ప్రేమకు నో కోని
అభాగ్యురాలిగా మిగిలిపోతుంది. ప్రేమలోని సుద
నాన్ని చవిచూసే అదృష్టం తనకీ జన్మలో దు.
అభిరాం లాంటి మంచి వ్యక్తికి భార్య కావడం ంత
అదృష్టం, ఎవరో అదృష్టవంతురాలు పుట్టే వుం ంది,
తను మాత్రం కాదు. కాలేదు, చూస్తూ చూస్తూ పరొ
కరి సంతోషాన్ని తాను పాత్రురాలు లేదు. కుమిలి మిలి
ఏడ్చింది వైష్ణవి.

మరో పది రోజులు గడిచినాయి.

ఆరోజు తన పుట్టిన రోజు కావడంతో వైష్ణవి లం
టుకుని కొత్తచీర కట్టుకుంది. తల్లి పెట్టిన పరవ న్నం
తిని, అప్పుడే పోస్టుమాన్ అందించిన మూ వేల
రూపాయల మనియార్డరును తల్లికి అందించి క లో
కూర్చుంది.

''ఇంత డబ్బు ఇచ్చారేమిటమ్మా'' అంది అ పూ
ర్ణమ్మ.

''నేను ఈమధ్య పంపిన 'ప్రేమంటే ఇదే' అ నవ
లకు ప్రెస్‌వాళ్ళు పారితోషికం పంపించా
రమ్మా, ఇదిగో నవల కూడా పంపారు''
అంది సంతోషంగా.

''సంతోషం తల్లీ, మనిద్దరి పొట్టలు నిండడానికి భగవంతుడే తోడయ్యాడమ్మా'' అంది అన్నపూర్ణమ్మ.

''నమస్తే'' అన్నాడు అపరచిత వ్యక్తి గుమ్మంలో నిలబడి.

''నమస్తే'' అంది వైష్ణవి అతడ్ని తేరపార చూస్తూ.

మనిషి అందగాడే, హీరోలా ఉన్నాడు, ఎవరింటికో వచ్చి వుంటాడు. దారి తప్పి ఇలా వచ్చాడు అనుకుంది.

''మీరు..మీరెవ్వరో నాకు తెలియదు క్షమించండి. ఇంతకు ముందు ఎప్పుడూ నేను చూడలేదు'' అంది తడబడుతూ.

''నా పేరు అభిరాం, ఫోన్ అభిమానిని'' అన్నాడు అభిరాం నవ్వుతూ.

వైష్ణవి ముఖం నల్లబడింది. తను లేచి నిలబడి అతనికి స్వాగతం చెప్పలేని తన నిస్సహాయతకి సిగ్గుపడింది.

''ఓ, మీరా, రండి, రండి వెల్‌కం'' అంది తను అక్కడ నుండి లేచి నిలబడే ప్రయత్నం చేయకుండానే.

''మీరు వైష్ణవిగారు కదూ, మీ పనిని చెడగొట్టినట్లున్నాను.'' అన్నాడు అక్కడే వున్న మరో కుర్చీలో కూర్చుంటూ.

''అబ్బే లేదండీ, నేను తరువాత రాసుకుంటాను'' అంటూనే తల్లిని పిల్చి కాఫీ తెమ్మని చెప్పింది. అన్నపూర్ణమ్మ రెండు కప్పులతో కాఫీ పట్టుకొచ్చింది. వైష్ణవి తల్లిని అభిరాంకి పరిచయం చేసింది.

''నా పేరు అభిరాం, నేను మీ అమ్మాయి అభిమానిని. మీరు ఇష్టపడితే మీ ఇంటల్లుడు కావాలనుకుంటున్నాను'' అన్నాడు సూటిగా అన్నపూర్ణమ్మతో.

''మంచిది బాబు'' ఆమె కళ్ళల్లో సంతోషం తొణుక్కుమంది. వెనువెంటనే ఆమె కళ్ళు వర్షించాయి.

''ఏమిటమ్మా అలా వున్నారు, నేనేమైనా తప్పుగా మాట్లాడానా'' అన్నాడు అభిరాం బిత్తరపోతూ.

''నువ్వు తప్పుగా మాట్లాడలేదు బాబు. మా దురదృష్టానికి ఏడుస్తున్నాను. అమ్మాయి డిగ్రీ చదివే రోజుల్లో అనుకోకుండా ఒక యాక్సిడెంటులో ఒక కాలును పోగొట్టుకుంది, పెట్టుడు కాలు వచ్చింది. అప్పటి నుండి అమ్మాయి కుమిలిపోతూనే వుంది. వచ్చిన సంబంధమల్లా అమ్మాయి అవిటితనాన్ని చూసి వెనక్కి తిరిగి పోతూనే వుంది. వీళ్ళ నాన్నగారు దీని చిన్నతనంలోనే పోయారు. మాకున్న కొద్దిపాటి ఆస్తిని కరిగించి అమ్మాయికి చదువు చెప్పించాను. ఇప్పుడు అమ్మాయి రచనలే మా ఇద్దరి జీవనోపాధి'' అంది ఏవరిస్తూ అన్నపూర్ణమ్మ.

వైష్ణవి తలెత్తి అభిరాం ముఖం చూడలేకపోయింది. అప్పుడు చూసాడు అభిరాం వైష్ణవి కాళ్ళవైపు, అతడు చిరునవ్వుతో ఆమె కళ్ళల్లోకి చూసాడు. ఆమె కుర్చీలో అపరంజి బొమ్మలా మెరిసిపోతోంది. అపురూప లావణ్యవతి అనుకున్నాడు.

''క్షమించండి, మీ మనసు బాధ పెట్టివుంటాను. అందుకే మిమ్మల్ని తొందరపడవద్దని హెచ్చరించాను. ఫోనులో ఈ విషయం చెప్పాలనే అనుకున్నాను. కానీ చెప్పలేకపోయాను. ఎందుకో తెలుసా...నన్ను ప్రేమించే మిమ్మల్ని ఒక్కసారి కరువుతీరా చూసుకోవాలన్న పేరాశ కలిగింది. ఈ లోకంలో నన్ను కూడా ప్రేమించే మనిషి ఒకరున్నారన్న తృప్తి మిగులుతుందని భావించాను. మిమ్మల్ని ఎప్పుడూ తప్పుగా నేనర్థం చేసుకోను. మీరొక అపురూపమైన అభిమానిగా ఎప్పుడూ నా మనసులోనే వుంటారు. మిమ్మల్ని పొందే అదృష్టం నాకు లేదు, మీకు తగ్గ అమ్మాయిని చూసి వివాహం చేసుకోండి'' అంది వైష్ణవి బొట బొట కన్నీరు కారుస్తూ రెండు చేతులు జోడించింది.

ఆమెలోని సంస్కారానికి ముగ్ధుడయ్యాడు అభిరాం.

''మిమ్మల్ని చూడాలన్న ఆత్రంతో అంత దూరం నుండి వస్తే వెళ్ళిపొమ్మంటారా వైష్ణవీ, నన్నెంత అపార్థం చేసుకున్నారు. మీకు కన్ను వంకరా, కాలు వంకరా, ఆస్థి వుందా లేదా అని కాదు, నేను మిమ్మల్ని చూడక ముందు నుండే ప్రేమించడం మొదలుపెట్టాను. నేను కోరుకునేది మీ అంతఃసౌందర్యాన్ని, నాకది చాలు. మీరు సంతోషంగా వుండండి. మన పెళ్ళి త్వరలోనే జరుగుతుంది'' అన్నాడు అభిరాం.

వైష్ణవికి సంతోషంతో నోట మాట రాలేదు.

''థాంక్యూ, అభి, థాంక్యూ వెరీమచ్'' ఆమె కళ్ళు ఆనందబాష్పాలు కురిపించాయి.

''బాబు ఇది నిజమా'' అంది అన్నపూర్ణమ్మ అంతా విని.

''ముమ్మాటికీ నిజం'' అభిరాం.

మరో నాలుగు రోజుల్లో ఇరు పక్షాల పెద్దల సమక్షంలో వైష్ణవి వివాహం అభిరాంతో అతివైభవంగా జరిగిపోయింది.

అది మొదటి రాత్రి.

''ఏమండీ నా అవిటితనాన్ని చూసి వెళ్ళిపోతారనుకున్నాను. కానీ 'ప్రేమంటే ఇదే' అని ఋజువు చేసుకున్నారు. నేను చాలా అదృష్టవంతురాల్ని. మీవంటి భర్త లభించడం నా పూర్వజన్మ సుకృతం'' అంది భర్త గుండెలపై వాలిపోతూ.

''అదృష్టం నీది కాదు నాది వైష్ణవి, ప్రేమించిన మనిషిని పెళ్ళి చేసుకోగలిగాను. అవిటి తనమన్నది మనిషికి వుండొచ్చు కానీ, మనసుకు ఉండకూడదు'' అన్నాడు భార్యను మనసారా హృదయానికి హత్తుకుంటూ అభిరాం.

★

